జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 19, మే 2025
www.prajajyothinews.com



## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే
# మిల్లులకు తరలించాలి

లారీల కొరత లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు
కలెక్టర్ ధాన్యం కొనుగోలు తీరును ఆకస్మికంగా తనిఖీ





## లిఫ్ట్ పనులు నత్తనడకపై..
# అసహనం

ాలక వీడు, మే 18 ( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని బెట్టేతండా, జానపహాడ్ లిఫ్ట్ పనులను పరిశీలించిన భారీ నీటి పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బెట్టేతండా లిఫ్ట్ 33.83 కోట్ల నిర్మించడం జరుగుతుందని, ఈ లిఫ్ట్ బెట్టేతండా, పాద్య తండా సజ్జపురం 2041 ఎక్కరాలకి రైతులు ప్రయోజనం ఏర్పడుతుందని, ఒక్క ఎక్కరానికి ఖర్చు 1లక్ష 66వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందిని అన్నారు. జానపహాడ్ లిఫ్ట్ 270కోట్లు వ్యయం తో నిర్మించడం జరుగుతుందని అన్నారు. జానపహాడ్ లిఫ్ట్ కింద జానపహాడ్, అలింగాపురం, పాలకీడు, బత్తలపాలెం, యల్లాపురం, కోమటికుంట, గుండెబోయినగూడెం, గుండ్లపహాడ్, గుండుగుంట్లపాలెం తదితర గ్రామాల రైతులకు లబ్ది చేకూరుతుంది అన్నారు. జానపహడ్ లిఫ్ట్ ని గత ప్రభుత్వం హయాంలో లో 171 కోట్లకు ఎస్టిమేషన్ వేయగా, దీని సామర్థ్యం పెంపు దిశగా 270 కోట్లకు ఎస్టిమేషన్ పెంచడం జరిగిందని అన్నారు. ఈ యొక్క లిఫ్ట్ కింద భూములు కోల్పోయిన రైతులకి నష్టపరిహారం డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ లిఫ్ట్ యొక్క పనులు త్వరితగతిన జరగడంలేదని మంత్రి అసహనం వ్యక్తం చేయడం జరిగింది. ఈ యొక్క లిఫ్ట్ పనులను నవంబర్ కల్లా కంప్లీట్ చేయాలని మంత్రి కాంట్రాక్టర్ ని ఆదేశించడం జరిగింది.

## సమస్యల వలయంలో
# గ్రామ పంచాయతీలు

గ్రామపంచాయతీలో ఖజాన లేక లక్షల్లో అప్పులు చేసిన కార్యదర్శులు
ఏడాది కాలంగా నిధులు లేక అస్తవ్యస్తంగా గ్రామాలు
నామమాత్రంగా గ్రామాల్లో ప్రత్యేక పాలన
మౌలిక వసతులు లేక ఆగమాగం



## ఆధ్యాత్మిక చింతన
# అలవర్చుకోవాలి.!

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా,మే18(ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. అనుముల మండల పరిధిలోని చల్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా పూజారుల ఆధ్వర్యంలో వేద మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించి ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎంసీ



## సోలిపురం చెరువు నుండి ఇష్టానుసారంగా మట్టి తోవ్వకాలు



## ఏటా లక్షల కేటాయింపు...
# అయినా మారని దుస్థితి

గత పాలకుల పనితీరుకు నిదర్శనం
మరి కొద్ది రోజుల్లో ప్రక్షాళన చేస్తాం...!
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
పూడికతో పేరుకుపోయిన మెయిన్ డ్రైనేజీ కాలువ పరిశీలన



## చెన్నారెడ్డి పరామర్శించిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**మునుగోడు: మే. 18. (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని సీనియర్ నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి కి వారం రోజుల క్రితం మోకాలి శస్త్ర చికిత్స జరగడంతో మునుగోడు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి చెన్నారెడ్డి గారిని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న %జూశ్రీ%నల్గొండ జిల్లా కార్యదర్శి %మీూజ% నెల్లికంటి సత్యం ఈ కార్యక్రమానికి వారితో పాటు సిపిఐ,కార్యదర్శి చాపల శ్రీను మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య మండల కార్యవర్గ సభ్యులు ఈథుల కంటి కైలాసం లక్ష్మారెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి.!

**-ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**





**హాలియా,మే18(ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. అనుముల మండల పరిధిలోని చల్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా పూజారుల ఆధ్వర్యంలో వేద మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించి ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి మెమెంటో లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురవుతున్నారని,దైవచింతన అలవర్చుకోవాలని,దీని ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. గ్రామస్తులు ఐక్యంగా దేవాలయం నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,రావుల చిన బిక్షం యాదవ్,కుంటి గొర్ల శ్రీనివాస్, రావుల రాంబాబు,అల్లి పెద్దిరాజు యాదవ్,కట్టెబోయిన గురువయ్య యాదవ్,చేగొండి కృష్ణ,సీఐ ఆర్కెపల్లి ఆంజనేయులు, కట్టెబోయిన అనిల్ కుమార్, నకిరేకంటి సైదులు మాదిగ, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు

**గ్రామపంచాయతీలో ఖజాన లేక**

**లక్షల్లో అప్పులు చేసిన కార్యదర్శులు**

**ఏడాది కాలంగా నిధులు లేక అస్తవ్యస్తంగా గ్రామాలు**

**నామమాత్రంగా గ్రామాల్లో ప్రత్యేక పాలన**

**మౌలిక వసతులు లేక ఆగమాగం**








**భూదాన్ పోచంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి)** గ్రామాల్లో ఖజానా లేక కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు లేక సమస్యల వలయంలో తాండవిస్తున్నాయి. ఏడాదికి పైగా పాలకవర్గాల పదవీ కాలం ముగిసిపోవడం కొన్ని నెలలుగా ప్రత్యేక పాలన నామమాత్రంగానే కొనసాగుతుంది. గ్రామాలకు నిధులు విడుదల కాకపోవడంతో లక్షల్లో అప్పులు చేసి కార్యదర్శులు నెట్టుకు రావాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. నిర్వహణ భారం కావడంతో కార్యదర్శులు విలవిలాడుతున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలంటే అప్పు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఏడాదికాలంగా నిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టలాడుతున్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి సర్పంచ్ పదవి కాలం ముగియడంతో పరిపాలన వ్యవస్థ ప్రత్యేక అధికారుల చేతిలోకి వెళ్ళింది. నాటి నుంచి నేటి వరకు ఖజానాల్లో కాసులు జమకు నోచుకోకుండా పోతుండడంతో వచ్చే అరకోర నిధులు సిబ్బంది వేతనాల చెల్లింపులకే సరిపోతున్నాయని కార్యదర్శులు పేర్కొంటున్నారు. మౌలిక మరమ్మత్తులకు నిధులు లేవు. చేసిన పనులకు బిల్లులు రాక ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ఖజానాలో కాసులు లేక గ్రామపంచాయతి ప్రత్యేక అధికారులు, ఇటు గ్రామపంచాయతీ కార్యదర్శులు దిక్కుతోచని స్థితిలో గ్రామాలను సందర్శి స్తున్నారు. దీంతో గ్రామాల్లో పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీలకు పెరుక్కు పోతున్న బకాయి నిధులను విడుదల చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో ప్రజలు వేచి చూసే ధోరణి కొనసాగుతోంది.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**లారీల కొరత లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**కలెక్టర్ ధాన్యం కొనుగోలు తీరును ఆకస్మికంగా తనిఖీ**





**భూదాన్ పోచంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి)** రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం రోజున కలెక్టర్ పర్యటించి భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు,దంతూరు, శివారెడ్డి గూడెంలోని పిఏసిఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేరుగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు సరిపడ ఉన్నాయా, తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉండాటానికి వీలులేదని వెంటనే తరలించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతుల ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్యాడి క్లీనర్ లతో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అధికారులు ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పీహెచ్ సీ లో

# అగ్నిప్రమాదం

-ప్రమాదంలో ఆహుతైన మందులు, వివిధ సామాగ్రి

-సుమారు రూ. లక్ష ఆస్తి నష్టం

-అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సంబంధించిన ప్రమాదం

-అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణహాని జరుగలేదు

-ముందస్తుగానే హెచ్చరించిన ప్రజాజ్యోతి"పత్రిక... "నిడమనూరు ప్రాధమిక వైద్యశాలకు సుస్తి" అనే శీర్షిక







**నిడమనూరు,మే18(ప్రజాజ్యోతి ):** నిడమానూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం భవనంలో మందులు ఉండే గోదాంలో శనివారం అర్ధరాత్రి తెల్లవారితే ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి సామాగ్రికి అంటుకోవడంతో పెద్ద ఎత్తున ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఆహుతైన మందులు , గత రికార్డు లు,సిరఫ్ లు,ఐఆర్ మిషన్,ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా దగ్ధమైపోయాయి. ఆసుపత్రిలో సుమారు రూ. లక్ష ఆస్తి నష్టం వాటిల్లిందని పలువురు అంచనా వేశారు. ఈ ప్రమాదం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రమాదం సంభవించింది... వెంటనే నైట్ వాచ్ మెన్ లు, రాత్రి పూట విధుల్లో ఉండే సిబ్బంది స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఎగిసిపడే మంటలు వ్యాపించడంతో ఆసుపత్రిలో మొత్తం గదులు పూర్తి పోగతో కుమ్మేసి ఉండడంతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు.. ఈ విషయం తెలుసుకొని నల్లగొండ డిప్యూటీ డీఎంహెచ్ వొ రవి హుటాహుటిన నిడమానూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని... ఫైర్ సిబ్బంది మంటలను అర్పివేసేంతవరకు ఉండి సిబ్బందికి ధైర్యం చెప్పి వెళ్ళిపోయాడు. తిరిగి ఆదివారం ఉదయం నల్లగొండ జిల్లా డిఎంహెచ్ వో ఆదేశాల మేరకు నిడమానూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని షార్ట్ సర్క్యూట్ కారణంగా నిడమనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం భవనంలో సుమారు రూ . లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని డిప్యూటీ డీఎంహెచ్ వొ రవి అంచనా వేయడంతో పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై ఆయా శాఖల అధికారులు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనంలో సంభవించిన ప్రమాదాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి ఆయా శాఖల ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని కోరారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణహాని జరుగుకపోవడంతో జిల్లా,మండల స్థాయి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డిప్యూటీ డీఎంహెచ్ వొ వెంట డాక్టర్ కేవి. అరవింద్, డాక్టర్ రమ్య , ఇంచార్జీ డాక్టర్ రఫీ, జలీల్ పాషా, సిబ్బంది తదితరులు ఉన్నారు. –ఇదిలా ఉంటే... నిడమానూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం శిధిలావస్థకు చేరిందని గత రెండు నెలల క్రితమే "ప్రజాజ్యోతి"పత్రికలో "నిడమనూరు ప్రాధమిక వైద్యశాలకు సుస్తి???" అనే శీర్షిక ను ముందస్తుగానే హెచ్చరించారు. అయినా కానీ ఆసుపత్రిని తొలగించి. నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించాలని పలువురు పేర్కొంటున్నారు. నిడమనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం భవనం పై ఎన్నో డిమాండ్ వచ్చినా నేటి వరకు శిధిలావస్థలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో కార్యాకలాపాలు కొనసాగుతుండడంతో విడ్డూరంగా ఉందని స్థానిక మండల ప్రజలు,పలువురు కాంట్రాక్టర్ పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నూతన భవనం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను పలువురు కోరుతున్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి


- వర్షాలు పడితే ఇబ్బందులు తలెత్తే అవకాశం
- ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి
- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి





**చౌటుప్పల్, మే 18 ( ప్రజా జ్యోతి )** తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. ఆదివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడితే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఎమ్మార్వో హరికృష్ణ, ఏవో నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు గౌస్ ఖాన్, నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు కవి గాయకుడు ముంద్ర బసవయ్య మృతి



**కోదాడ టౌన్, మే 18 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి గాయకుడు ముంద్రా బసవయ్య మృతి చెందారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. . అదేవిధంగా సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై పుస్తకాలను రాసి సమాజ చైతన్యానికై తన వంతు బాధ్యతగా సమాజానికి ఎనలేని సేవ చేశారు. కాగా వారి మృతి పట్ల కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.

## ఆలేరు లో ఇక్కిరి ధర్మన్న 20వ వర్ధంతి

### ధర్మన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు




**ఆలేరు, మే 18(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) ఎన్‌డిఆర్ కార్యాలయంలో ఆదివారం ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న 20వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వస్పరి బాలమల్లేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జన్నె మల్లేష్ మాట్లాడుతూ ప్రజా ద్రోహులు, లంపేన్ గ్యాంగ్ అరాచకతతో కామ్రేడ్ ధర్మన్నను హత్య చేసి 20 సంవత్సరాలు గడిచినా, ఆయన ఉద్యమాన్ని ప్రజాప్రేమను, పోరాటపటిమను ప్రజల నుంచి వేరు చేయలేకపోయారన్నారు. ప్రజల కోసం జీవించిన విప్లవకారులు ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించతారనీ, వారికి మరణం లేదని వ్యాఖ్యానించారు. ఈ సభ ప్రారంభానికి ముందు కామ్రేడ్ ధర్మన్న చిత్రపటానికి ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య, ఇతర కామ్రేడ్లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, ఇఫ్ట్ రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నాగరాజు, పార్టీ మరియు ప్రజాసంఘాల నాయకులు సత్తయ్య, సునీత, సునీల్, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏటా లక్షల కేటాయింపు... అయినా మారని దుస్థితి

గత పాలకుల పనితీరుకు నిదర్శనం

మరి కొద్ది రోజుల్లో ప్రక్షాళన చేస్తాం...!

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

పూడికతో పేరుకుపోయిన

మెయిన్ డ్రైనేజీ కాలువ పరిశీలిన



**మిర్యాలగూడ, మే18, (ప్రజాజ్యోతి ):** బడ్జెట్లో ఏటా లక్షల రూపాయల కేటాయింపు... అయినా పట్టణంలోని ప్రధాన మురుగు కాలువ దుస్థితి మారడం లేదు... గత పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం... ఇకపై తాము ఉపేక్షించేది లేదు... కొద్దిరోజుల్లోనే ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం పట్టణంలోని చెత్తాచెదారంపూడికపోయిన ప్రధాన డ్రైనేజ్ కాలువను తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా పెరిగిపోయిన చెట్లను చెత్త చెదారాన్ని తొలగించకపోవడంతో కాలువలు పూడికతో నిండిపోయి ఉండటం గమనించారు. ప్రతి సంవత్సరం మున్సిపల్ నిధులలో డ్రైనేజీ కాలులలో పూడిక తీసేందుకు లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ డ్రైనేజీ కాలువల పరిస్థితి ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న అన్ని సమస్యలు తాను స్వయంగా సందర్శించి, పరిశీలించితెలుసుకుంటున్నానని, ఆయా సమస్యల ను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తాన న్నారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## చెరువు మట్టి తరలింపులో కొనసాగుతున్న గ్రామస్తుల అందులోన

### చెరువు సర్వే చేయాలని గ్రామస్థుల డిమాండ్

### అధికారులు రంగంలోకి దిగిన శాంతించని స్థానికులు





**అనంతగిరి, మే 18 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో గల గిద్దెకుంట చెరువు నుండి ఓ బడ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులకు మట్టిని తరలిస్తున్నాడని శుక్రవారం గ్రామస్తులు అడ్డగించి పనులు నిలిపివేసిన విషయం తెలిసిందే కాగా ఆదివారం తిరిగి మట్టి తరలించడానికి రోడ్డు కాంట్రాక్టర్ ట్రిప్పర్లతో చెరువు మట్టి తవ్వకాలు ప్రారంభించారు కాగా అనుమతులు చూపకుండా మట్టి తవ్వకాలు జరుపుతుండడంతో గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన రెవిన్యూ, పోలీసులు అధికారులు ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ శాంతించని సానికులు వాహనాలకు గడ్డంగా బైఠాయించారు. సుమారు 9 ఎకరాల్లో ఉన్న గిద్దెకుంట చెరువుకు సర్వే చేపట్టి హద్దులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతు వారిగా చెరువు మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన అధికారులు ప్రైవేట్ కాంట్రాక్టర్ కు వత్తాసుపలకటాన్ని ఖండించారు.

## అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించండి

### విధులకు డుమ్మా కొట్టె వైద్యులపై చర్యలు

### -ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ,మే 18, ( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఎవరైనా గైర్హాజరైనా, సమయపాలన పాటించక పోయినా వారిపై చర్యలు తప్పవని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) హెచ్చరించారు. ఆదివారం మిర్యాలగూడపట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూమిర్యాలగూడ నియోజకవర్గం ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో నియోజకవర్గం లోని కార్మికులు, పేదలు, పరిసర ప్రాంత ప్రజలు అధికంగా ఏదో ఒక సమస్యతో ఏరియా ఆసుపత్రికి వస్తుంటాం న్నారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. శానిటైజేషన్ విషయంలో నిత్యం ఆస్పత్రిలోని అన్ని వార్డులు శుభ్రం చేస్తూ హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శుభ్రం చేయాలన్నారు. నల్గొండ జిల్లాలోనే మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి అత్యధికంగా రోగులు వచ్చే ప్రభుత్వ ఆసుపత్రి, అత్యధికంగా ప్రతీ నెల పెద్ద సంఖ్యలో డెలివరీలు, సర్జరీలు జరుతున్నాయి అంటే ఇది సామాన్య మైన విషయం కాదన్నారు. ఈ విషయంలో వైద్యులను అభినందించారు. సామాజిక బాధ్యతతో పేద ప్రజలకు తమ వైద్య సేవలను అందిస్తూ ఏరియా ఆసుపత్రిలో వైద్యం అంటే ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ఉంది అనే విధంగా ఉండాలన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సందర్శించి, రోగులను, ప్రజలతో కలసి మాటాడి వారి సమస్యలు తెలుసుకొని హాస్పిటల్ లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరద్, వైద్యులు,

# ధర్మన్న ఆశయాలను అనుసరిద్దాం

### - ధర్మన్న స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



**తంగుటూరు, మే 18(ప్రజాజ్యోతి):** ప్రతిఘటనోద్యమం అమర వీరుడు, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు, తంగుటూరు మాజీ సర్పంచ్ కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న ఇరవై వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ధర్మన్న వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ధర్మన్న చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఇక్కిరి సహదేవ్ స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను నిద్ర వెయ్యగా, అనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్‌లు మాట్లాడారు. కామ్రేడ్ ధర్మన్న అనేక ఆటుపోట్లను, పోలీస్ నిర్బంధాలను ఎదుర్కొంటూ ఆలేరు విప్లవోద్యమంలో అంకిత భావంతో ముందుకెళ్లారని, ఆయన ఆశయాలను సజీవంగా నిలబెట్టుకోవడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలకు అనుకూల పరిస్థితుల స్థానంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. పహాల్గాం ఘటన ప్రజలలో తీవ్ర ఆందోళనను కలిగించిందని, అమెరికా మధ్యవర్తిత్వాన్ని శాంతి ప్రయత్నంగా ప్రస్తావించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం తీవ్రంగా ఖండించతగిన చర్య అని పేర్కొన్నారు. అమరత్వానికి ఇరవై ఏండ్లు, ఆశయాల్ని సజీవంగా నిలబెట్టుకుందాం అనే నినాదంతో జరిగిన ఈ సభ ప్రజా ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని నూరిపోసింది. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు మారుజోడు సిద్దేశ్వర్, కట్టా సమరసింహారెడ్డి, ఆర్. సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, పిన్నపు రాఘవ రెడ్డి, ఇక్కిరి శ్రీనివాస్, శికిలం కుమారస్వామి, ఆర్. ఉదయ్, చిరబోయిన కొమురయ్య, కొత్తపేట వీరమల్లు, మారుజోడు కుమార్, కల్లెపు శంకర్, గడ్డం మంకయ్య, మామిడాల బాలమల్లేష్, మామిడాల ప్రవీణ్, పంజాల మురళి, నల్ల నర్సింగరావు, ఇక్కిరి బీరయ్య, ఇక్కిరి సంపత్, కుర్రి మార్కండేయ, ఇక్కిరి మధు, కడకంచి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామకృష్ణ విద్యాలయం 1999 - 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - ఉపాధ్యాయులతో ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫోటో



**ఆలేరు, మే 18(ప్రజా జ్యోతి):** శ్రీ పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 1999%–%2000 విద్యాసంవత్సరానికి చెందిన ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం విద్యాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల క్రితం విడిపోయిన మిత్రులు మళ్లీ కలసి ఆనాటి బాల్య జ్ఞాపకాలను పంచుకుంటూ, పాఠశాల రోజులను స్మరించుకుంటూ ఈ సమావేశం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురువులను కలుసుకుని, వారి స్మృతులను పునఃస్మరించుకున్నారు. విద్యాబోధనలో చూపిన క్రమశిక్షణ, ఆచార్యుల పట్ల గల గౌరవాన్ని, పాఠశాల వాతావరణాన్ని గుర్తుచేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకరాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఇరవై ఐదు ఏళ్ల తర్వాత మళ్లీ కలవడం ఎంతో గొప్ప విషయం. ప్రతి ఒక్కరూ తమ జీవితం లో ఉన్న స్థాయిని సాధించడంలో విద్యా పునాది గొప్ప పాత్ర పోషించిందన్నది స్ఫూర్తిదాయకం అని అభిప్రాయపడ్డారు. పాత జ్ఞాపకాలు నెమరేసుకుంటూ, నూతన ఉత్సాహంతో సాగిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే విశేష సంఘటనగా మిగిలింది. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించి మెమెంటో లు అందజేశారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు బండి రాజుల శంకర్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో స్థిరపడిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవులు, కుమారస్వామి, వెంకటప్రసాద్, మధు, వెంకటేష్, ప్రసాద్, పారిజాత పుష్పం, సుశీల (పి ఈ టీ), రమాదేవి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు వై. శివకుమార్, బి. మల్లేష్, సయ్యద్ మహ్మద్ ఘోరి, శ్రావణ్, ప్రదీప్, సిద్దిరాజ్, విష్ణువర్ధన్, బైరి మహేందర్, ఘనగని శోభ, సుకన్య, సుజాత, దూడల భవాని, పల్లె గంగాభవాని, గాడిపల్లి లావణ్య, ముప్పు కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ మోతాదులో ధాన్యం తూకం వేస్తున్నట్లు రైతుల ఆరోపణలు

### - కొనుగోలు కేంద్రంలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

**నాంపల్లి ,మే,18(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు టీపి గౌరారం మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన కొనుగోలు కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. రైతు సమస్యలపై శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అందుకు కలెక్టర్ స్పందించి త్వరలో విచారణ చేపడతామని చెప్పినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో గతంలో రైతులకు జరుగుతున్న సమస్యలు అవకతవకల గురించి సింగిల్ విండో చైర్మన్ కు వివరించినట్లు, పలుమార్లు చెప్పిన ఆయన బెకారతు చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులు పలు సమస్యలపై పలుమార్లు అడిగినట్లు చెప్పారు. హమాలీలు రైతులకు తెలియకుండానే బస్తాకు కావలసిన దాన్యం కంటే ఎక్కువ మోతాదులో ధాన్యం తూకం వేస్తున్నట్లు రైతులు వెల్లడించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయం అవకతవకలపై విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కృష్ణారెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అనంతగిరి, మే 18(ప్రజా జ్యోతి)** అనంతగిరి మండలంలో ని అనంతగిరి సబ్స్టేషన్లో 11 కె.వి అనంతగిరి ఇండస్ట్రియల్ ఫీడర్ మీద మెయింటినెన్స్ పనుల గురించి నేడు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఖానాపురం గ్రామానికి, ఖానాపురం రైస్ మిల్లులకు మరియు అనురా కాలేజీకి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించగలరని అనంతగిరి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు



# మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలం

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



**మిర్యాలగూడ,మే 18, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం జంకు తండా పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విపలమయ్యారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గ్రామ శాఖ మహాసభ అంజనపల్లి రామలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియాలో రోజువారి కూలి పని చేసేవారు అధికంగా ఉన్నారని, ఈ వేసవి కాలంలో మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రూ. 500 రూపాయల నుంచి 1000 రూపాయల వం- కు అందరూ జమ చేసి మంచినీరును కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఈ ప్రాంతంలో నెలకొందన్నారు. మిషన్ భగీరథ నీరు అతి స్వల్పంగా వస్తున్నాయని, ఇంటికి ఒక బిందె తప్ప అధిక నీరు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చొరవ తీసుకొని నీటి సరఫరాను ప్రతిరోజు కొనసాగించాలన్నారు. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ రోడ్డు ఇరువైపులా మట్టి వేయకపోవడంతో ప్రమాదాలు జరిగే కాలనీవాసులు గాయాల పాలవుతున్నారని ఆయన అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళన చేపడతామని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ రాంపంగు బిక్షం స్వామి, మహిళా సమైక్య నాయకురాలు కోటమ్మ లీలమ్మ, సైదమ్మ ,వెంకటయ్య, విజయ్, లక్ష్మమ్మ, మస్తాన్, సంధ్య, షేక్ రజియా బేగం, ఆసంపంగి పద్మ, రాశుల తులసి, నాగు, కాసిం, చింటూ ఆలేటి బిక్షమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - క్రీడాకారులకు టీ షర్ట్స్, పౌష్టికాహారం అందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ,మే 18, (ప్రజాజ్యోతి ):** ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఉచిత సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నూకల వేణుగోపాల్ రెడ్డి (ఎన్. వి. ఆర్)యూత్ చే నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఉచిత వాలీబాల్ కోచింగ్ ను ఎమ్మెల్యే బిఎల్ఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు టి షర్ట్స్ పంపిణీ చేశారు. కోచింగ్ లో పాల్గొన్న పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారంను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులకు ఉచితంగా సమ్మర్ క్యాంపు ద్వారా శిక్షణ ఇస్తున్న ఎన్. వి. ఆర్ యూత్ సభ్యులకు అభినందించారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్య మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ రవి నాయక్, పిడి వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, నాగు నాయక్, బూడిద సైదులు, సేవాదళ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆడోతు శరత్, కోచ్ లు,క్రీడాకారుల తల్లిదండ్రులు, వాకర్ సభ్యులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరమ్మా... ఒకసారి మా గోడు కనుమా...!

## మిషన్ భగీరథ నీళ్లు అందక అల్లాడుతున్న గ్రామ ప్రజలు

## బజారును ఆక్రమించి నిర్మాణం....నిర్లక్ష్యం లో అధికారులు



**మిర్యాలగూడ,మే18, ( ప్రజాజ్యోతి ):** వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ అనేకసార్లు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇంతవరకు అమలుచేసిన వారు లేరు అంటూ నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామస్తులు అంటున్నారు. గత 2 నెలలుగా మిషన్ భగీరథ త్రాగునీళ్లు రావడంలేదని గ్రామానికి చెందిన మెరుగు జానీ పంచాయతీ కార్యదర్శి కి ఏప్రిల్ 28వ తారీఖు నాడు వినతి పత్రం అందించి సమస్య పరిష్కరించాలని కోరిన ఫలితం లేకపోవడంతో ఎంపీడీవో ను సంప్రదించి మిషన్ భగీరథ త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. పక్క బజారుకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది...త్రాగునీటి అంతర్గత సరఫరాలో ఉన్న సమస్యను పరిష్కరించి ఉన్నతాధికారులు కలెక్టర్ వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**రహదారి పై అక్రమ నిర్మాణాలు:**

ఆమనగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 ఫీట్లు సీసీ రోడ్డు నిర్మిస్తే నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ , బజారు వాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారనిగ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్థానికుడు మెరుగు జానీ మాట్లాడుతూ ఏండ్ల తరబడి వినియోగించిన బజారు సిమెంట్ రహదారిని ఆక్రమించి నిర్మాణం చెసి స్థానికంగా నడిచి వెళ్లే వారికి, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. కార్యదర్శి స్పందించకపోవడంతో మండల ఎంపీఓ,ఎంపీడీవో, డి.ఎల్.పి.ఓ అధికారులకు సమాచారం ఇచ్చిన ఎటువంటి ఫలితం లేకపోయింది...సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో సోమవారం నాడు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

## -ఎస్సై బి. ప్రవీణ్ కుమార్



**మునగాల మే 18 (ప్రజా జ్యోతి):-** వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ వాహనదారులకు తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం బాధ్యతగా భావించాలన్నారు.

# చండూరులో దోటి నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





**చండూరు మే 18 (ప్రజా జ్యోతి)** బిఏ ఐ టి సి జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ చండూరు మండల కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న తండ్రి దోటి నరసింహ ఇటీవల కాలంలో మరణించారు. చండూరు మున్సిపల్ కేంద్రంలోని వారి నివాసంలో దోటి నరసింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చండూరు మండలంలోని సి పి ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య



**ఆత్మకూర్ ఎం మే 18(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో సోలిపురం రామ్ నర్సింహారెడ్డి వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం వెలుగు లోకి వచ్చింది వివరాల్లోకెళ్తే ఆత్మకూర్ మండలం మోరిపిరాల గ్రామానికి చెందిన కటిక సంధ్య 26 భర్త కృష్ణ వాళ్ళిద్దరికీ గత ఏడాది కిందట వివాహం జరగగా వీరిద్దరూ హైదరాబాదులో జీవనం కొనసాగి స్తున్నారు. ఇది ఇలా ఉండగా వారిద్దరికీ గత కొన్ని నెలలుగా కుటుంబ సమస్యల వివాదంలో సంధ్య మనస్థాపానికి గురై బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా స్థానికులు తెలిపారు. విషయం పై స్థానిక ఎస్సై కృష్ణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు..

# నిద్దరోతున్న నిఘా... వరుస చోరీలతో రెచ్చిపోతున్న దొంగలు

## మల్లిఖార్జున వైన్స్ లో 20 వేల నగదు, 80వేల సరకు ఎత్తుకెళ్లిన దుండగులు

**దామరచర్ల, మే 18,( ప్రజాజ్యోతి ):** మొన్న ఏటీఎం...నిన్న బంగారం దుకాణం... నేడు వైన్స్ దుకాణం... వరుస దొంగతనాలతో దామరచర్ల మండల కేంద్రంలో దొంగలు రెచ్చిపోతున్నారు... ప్రధాన రహదారి వెంట వున్న షాపులను కొల్లాగొడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. దామరచర్ల మండల కేంద్రంలో జాన్ పహాడ్ రోడ్ లో ఉన్న మల్లికార్జున వైన్స్ లో శనివారం గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి లోనికి వెళ్లి 20,000 నగదు 80 వేల విలువచేసే మద్యం బాటిళ్లను అపహరించకపోయారని వైన్స్ యజమాని తెలిపారు. ఈ మేరకు వైన్ షాప్ డ్యూటీ గుమస్తా అశోక్ రెడ్డి వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, అందులో దొంగల ఆనవాళ్లు కనపడుతున్నాయని, వాటి ఆధారంగా విచారణ చేపట్టామని ఎస్సై శ్రీ కాంత్ రెడ్డి తెలిపారు. కాగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దామరచర్ల మండలంలో పోలీసుల నిఘా వైఫల్యం తోటే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజల నుండి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల అద్దంకి నార్కట్పల్లి రహదారిపై ఉన్న ఏటీఎం ను కొల్లగొట్టిన దొంగలు దాదాపు 23 లక్షల నగదు అపహరించకపోయారు. వారం రోజుల క్రితమే ప్రధాన రహదారి వెంట ఉన్న బంగారం షాపును కొల్లగొట్టిన దుండగులు సుమారు 27 లక్షల విలువైన బంగారాన్ని అపహరించక పోయారు. అది మరవక ముందే జాన్పాడు రోడ్ ప్రధాన రహదారి వెంట ఉన్న వైన్ గుర్తుతెలియని దుండగులు కొల్లగొట్టారు. ఇవి కాక బైకుల దొంగతనాలు, చిల్లర కోట్లలో చోరీలు ఎక్కువయ్యాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చేర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి



**కొండమల్లెపల్లి,మే 18,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కోర్రోని తండాకు చెందిన కొర్ర రాగ గారి కుమారుడు కొర్ర సూర్య %డ% హారిక వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చేర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో తండా ముఖ్య నాయకులు మా జీ సర్పంచ్లు మాజీ వార్డు మెంబర్స్ తండా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ కేంద్రములో దోటి నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు తిప్పర్తి మహేష్

**చండూరు మే 18 (ప్రజా జ్యోతి)** జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ చండూరు మండల కార్యవర్గ సభ్యునీ తండ్రి అయిన కీ,,శే,,దోటి నరసింహ ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యుల్ని ఆదివారం రోజున చండూరు మున్సిపాలిటీ 1వ వార్డులో వారి నివాసంలో దోటి నరసింహ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు తిప్పర్తి మహేష్, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ చండూరు మండల అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న దోనిపాముల మాజీ సర్పంచ్ తిప్పర్తి దేవెందర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి వెంకటేష్ ,బిఆర్ఎస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంతాప దినోత్సవ కార్యక్రమ నివేదిక



**నల్గొండ మే 18 (ప్రజా జ్యోతి)** దేశంలో హెచ్ఐవీ ఎయిడ్స్ కారణంగా మరణించి నవా రిని స్మరించుకుంటూ కాంతివంతమైన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా జిల్లా డిపిఎం సుధాకర్ హాజరయ్యారు ఆయన తో పాటు, డ్యాప్కు సిబ్బంది, స్థానిక ఏ ఆర్ టి కేంద్రాల ఉద్యోగులు మరియు హెచ్ఐవీ అవగాహనపై పనిచేస్తున్న సి ఎస్ సి, ఎల్ డబ్ల్యూ ఎస్, ఎస్ ఎస్ కె, నేస్తం సొసైటీ కట్ట వెంకన్న వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఈ సందర్భంగా పాల్గొన్నారు. అలాగేఅందరి సహకారంతో ర్యాలీ విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జయ కుమార్, ప్రేమ్ నాథ్, జలీల్ ,అలివేలు, రమేష్, శ్రీను, చారి తదితరులు పాల్గొన్నారు.

# బెట్టేతండా జానపహాడ్ లిఫ్ట్ పనులు పరిశీలించిన మంత్రి ఉత్తమ్

## లిఫ్ట్ పనులు నత్త నడక పై అసహనం




**పాలక వీడు, మే 18 ( ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని బెట్టేతండా, జానపహాడ్ లిఫ్ట్ పనులను పరిశీలించిన భారీ నీటి పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బెట్టేతండా లిఫ్ట్ 33.83 కోట్ల నిర్మించడం జరుగుతుందని, ఈ లిఫ్ట్ బెట్టేతండా, పాద్య తండా సజ్జపురం 2041 ఎక్కరాలకి రైతులు ప్రయోజనం ఏర్పడుతుందని, ఒక్క ఎక్కరానికి ఖర్చు 1లక్ష 66వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందిని అన్నారు. జానపహాడ్ లిఫ్ట్ 270కోట్లు వ్యయం తో నిర్మించడం జరుగుతుందని అన్నారు. జానపహాడ్ లిఫ్ట్ కింద జానపహాడ్, అలింగాపురం, పాలకీడు, బత్తలపాలెం, యల్లాపురం, కోమటికుంట, గుండెబోయినగూడెం, గుండ్లపహాడ్, గుండుగుంట్లపాలెం తదితర గ్రామాల రైతులకు లబ్ది చేకూరుతుంది అన్నారు. జానపహాడ్ లిఫ్ట్ ని గత ప్రభుత్వం హయాంలో లో 171 కోట్లకు ఎస్టిమేషన్ వేయగా, దీని సామర్థ్యం పెంపు దిశగా 270 కోట్లకు ఎస్టిమేషన్ పెంచడం జరిగిందని అన్నారు. ఈ యొక్క లిఫ్ట్ కింద భూములు కోల్పోయిన రైతులకి నష్టపరిహారం డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ లిఫ్ట్ యొక్క పనులు త్వరితగతిన జరగడంలేదని మంత్రి అసహనం వ్యక్తం చేయడం జరిగింది. ఈ యొక్క లిఫ్ట్ పనులను నవంబర్ కల్లా కంప్లీట్ చేయాలని మంత్రి కాంట్రాక్టర్ ని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్, మండల పార్టీ నాయకుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, శేషిరెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, బాలు నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



# సోలిపురం చెరువు నుండి ఇష్టానుసారంగా మట్టి తోవ్వకాలు










**చండూరు మే 18 (ప్రజాజ్యోతి):** నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో చేసిన వెంచర్లో మట్టి అవసరం ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండా సోలిపురం గాంధీ సాగర్ చెరువు నుండి ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా మూడు రోజులపాటు యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేశారు. అందుకు అధికారుల నుండి ఎలాంటి అనుమతి పొందలేదు అని కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేస్తున్న నాయకులు వీరంతా అధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి అక్రమ మట్టి రవాణాకు పాల్పడ్డారు అని ఈ విషయాన్ని పలువురు గ్రామస్తులు సంబంధిత ఐబీ అధికారులు రెవెన్యూ పోలీసు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ వెంచర్లో మట్టి కొట్టించుకున్న వారిపై వెంచర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.





# శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి,మే 18, (ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డులోని కెఎమ్మార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మాజీ వార్డు సభ్యులు బీసీ సంఘం నాయకుడు కొడిదాల వెంకటయ్య పద్మ ల కుమారుడు పవన్ వనితల వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన రెడ్డి, పెద్ది శెట్టి సుధాకర్, మాదుగుల యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, వసకుల బక్కలయ్య, ఏరుకొండ రాము, గంధం సురేష్, కోట్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన: పోకల దేవదాస్

**-హైదరాబాదు నుండి చిట్యాలకు సిటీ బస్సుల పునరుద్ధరణ**

**చిట్యాల మే 18(ప్రజా జ్యోతి)** ప్రజల సౌకర్యార్థం దిలు సుక్ నగర్ డిపో సంబంధించి బస్సులను హైదరాబాదు నుండి చిట్యాల వరకు నడిపిస్తుండగా ఆదివారం నాడు నల్గొండ జిల్లా రీజినల్ ఆర్టీసీ అధికారులు చిట్యాల బస్టాండ్ లో దిల్సుక్నగర్ డిపోకు సంబంధించిన బస్సులను ఆపి డ్రైవర్లను ఎస్ఆర్ షీట్లను తీసుకొని ఇబ్బంది పెట్టడం జరిగింది. ఈ విషయంను జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆర్టీసీ నల్గొండ రీజినల్ అధికారి జాన్ రెడ్డి మాట్లాడి హైదరాబాదు నుండి వచ్చే బస్సులను యధావిధిగా నడిపించాలని ఎలాంటి అసౌకర్యానికి గురి చేయవద్దని అధికారులకు ఆదేశించడం జరిగింది. బస్సులను పునరుద్ధరించి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన శాసనసభ్యులు వీరేశం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామా కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పేదవారికి అండగా ఉంటా

**-గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారాయణ**





**రామన్నపేట మే 18( ప్రజా జ్యోతి)** పేదవారికి,ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తానని అన్ని సహాయ సహకారాలు తన వంతుగా అందిస్తానని గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారాయణ తెలిపారు. ఆదివారం నాడు పట్టణ కేంద్రంలో వనం లలిత అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయం తెలియజేయగా మృతదేశాన్ని సందర్శించి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నాజర్, కోణం చంద్రశేఖర్,బొడ్డు సురేందర్రావు,పట్టణ అధ్యక్షులు ఎండి జమ్మిరుద్దీన్,ఎండి అక్రమ్, వహీద్,పెద్ద బోయిన మని, కోట సుధాకర్,గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్,కొమ్ము శేఖర్, పల్లపు రవి, గట్కు నవీన్, లవణం సాయి, తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# ఆర్ఎంపీల గుట్టురట్టు

**-ఆర్.ఎం.పి అని బోర్డు పెట్టుకొని డాక్టర్ల వేషధారణలో ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు**

**పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా వి.నరేష్ కుమార్**



**నల్గొండ మే 18 (ప్రజాజ్యోతి)** నల్గొండ జిల్లాలో అక్రమ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చర్యలు కేసులు నమోదు నల్గొండ జిల్లా వ్యాప్తంగా గతంలో కాంపౌండర్లుగా పని చేసి, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి), టీ ఎస్ ఎం పి ఆర్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా డాక్టర్ల వేషధారణలో ప్రజలను మోసం చేస్తూ మానవ జీవితాలను ప్రమాదంలోకి నెట్టిన అక్రమ వైద్యులపై రిజిస్టర్ డా డి. లాలయ్య కుమార్ , చైర్మన్ డా కె. మహేష్ కుమార్ ఫిర్యాదు మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సంబదిత పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ నేపథ్యంలో, క్రింది నకిలీ వైద్య సంస్థలు మరియు వ్యక్తులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో బి ఎన్ ఎస్ 318,319 , ఎన్ ఎం సి యాక్ట్ 34,54, టీఎస్ ఎమ్ పి ఆర్ యాక్ట్ 22 ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 157/2025, 94/2025, 129/2025 ల క్రింద కేసులునమోదయ్యాయి. నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ శ్రీనివాస శ్రీ లక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, డీవీకే రోడ్, నల్గొండ ఏ. యాదయ్య సౌమ్య సుజని పాలీ క్లినిక్, మునుగోడు సర్కిల్, డీవీకే రోడ్ పాలకురి వెంకటేశ్వర్లు,యశ్వంత్ క్లినిక్, ముషంపల్లి రోడ్ కృష్ణా రెడ్డి. నల్గొండ 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోబాలాజీ క్లినిక్, శ్రీనగర్ కాలనీ వి. శ్రీనివాస్ ,దేవి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ఫ్యాన్సీ స్టోర్, ఏనీనగర్ జి. రామకృష్ణఉపేంద్ర ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ డయాగ్నోస్టిక్ సెంటర్, ఎన్. జీ. కాలేజీ సమీపంలో జి. ఉపేంద్రహెల్త్ కేర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ల్యాబ్, ఎస్. ఆర్. గార్డెన్ సమీపంలో రిజ్వాన్మునుగోడు పోలీస్ స్టేషన్నగెల్ల అంజయ్య క్లినిక్, నల్గొండ మెయిన్ రోడ్ నగెల్ల అంజయ్యలక్ష్మి శివాని హాస్పిటల్, హెచ్పి పెట్రోల్ బంక్ ఎదురుగా నలపరాజు వెంకన్నతిప్పర్తి పోలీస్ స్టేషన్జోయ్ క్లినిక్, తిప్పర్తి ఎస్. రత్నం మోక్షిత క్లినిక్, తిప్పర్తి నూకల నాగేశ్ ప్రణీత్ క్లినిక్, తిప్పర్తి గ్రామం వెల్లంపల్లి రమేష్, శంకర్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, కజిరామారం నిర్వహణ: ఎం. శంకర్ ఎక్సలెంట్ ఐ కేర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, తిప్పర్తి నిర్వహణ షేక్ హానిఫిర్యాదులు మేరకు నమోదు చేయబడ్డాయి. అలాగే సంబదిత నకిలీ వైద్యులు అయిన కాంపౌండర్లు ఆర్ ఎం పి /పి ఎం పి అని పేర్కొంటూ తమకి తాము వైద్యులమూ అని నమ్మపలుకుతు ఇష్టరీతినా ఆంటిబయోటిక్, స్టెరోయిడ్స్, నొప్పినివారణ ఇంజెక్షన్స్ వారి వద్దకు వచ్చే రోగులకు ఇస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నట్టుగా తనిఖీ అధికారులు గుర్తించారు. ఈ చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, అక్రమ వైద్యులను నిలువరించేందుకు తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ డా జి. శ్రీనివాస్ తెలియ చేశారు. అధికారికంగా అ-ర్హత ఉన్న, నమోదిత డాక్టర్లనే సంప్రదించండి. ఆర్. ఎం. పి అని బోర్డు పెట్టుకొని అక్రమంగా అల్లోపతి వైద్యం చేస్తున్న ఏవైనా క్లినిక్స్ ,ఫస్ట్ ఎయిడ్సెంటర్స్ గూర్చి దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లేదా జిల్లా వైద్య అధికారి కార్యాలయానికి లేదా 91543 82727 నెంబర్ కి వాట్సాప్ ద్వారా ఫిర్యాధులు చేయవచ్చని పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా వి. నరేష్ కుమార్ తెలియ చేశారు.

# ట్రంప్ దౌత్యరాజకీయం

అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకోకుండా దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరుకుంటున్నారు. అయితే ట్రంప్ మహాశయుడు మోదీ అభీష్టాన్ని నెరవేరుస్తారా? నెరవేర్చరు, సందేహం లేదు. ఏప్రిల్ 22, 2025న పహల్గాంలో ఉగ్రవాద దాడితో ప్రారంభమైన ఇండియా%-%పాకిస్థాన్ సంఘర్షణలో అమెరికా ప్రమేయం పెట్టుకుని తీరాలని డోనాల్డ్ ట్రంప్ విశ్వసిస్తున్నారు. ఈ ఘర్షణపై తాను మాట్లాడిన ప్రతిసారీ, ట్వీట్ చేసిన ప్రతిసారీ తానూ భాగస్తుడినని మరీ మరీ స్పష్టం చేస్తున్నారు. ట్రంప్ అత్యుత్సాహానికి మౌనమే ఇంతవరకూ మోదీ ప్రతిస్పందన. సెప్టెంబర్ 2019లో హ్యూస్టన్‌లో 'అబ్కీ బార్, ట్రంప్ సర్కార్' అని పిలుపు ఇచ్చినందుకు మోదీ ఇప్పుడు కలవరపడుతూ ఉండవచ్చని నేను అనుమానిస్తున్నాను. ఏప్రిల్ 22న, ఇతర ప్రపంచ నాయకుల వలే ట్రంప్ కూడా పహల్గాం ఘాతుకంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ఘటనను తీవ్రంగా ఖండించారు. మే 7న పాకిస్థాన్‌లో ఎంపిక చేసిన లక్ష్యాలపై భారత్ మిస్సైళ్ల, డ్రోన్‌ల దాడి ప్రారంభించింది. పూర్తి స్థాయి యుద్ధానికి దిగే ఉద్దేశం తమకు లేదని ఇండియా స్పష్టం చేసింది. భారత్ పాకిస్థాన్‌ల మధ్య సాయుధ ఘర్షణ శీఘ్రగతిన ముగుస్తుందని ఆశిస్తున్నానని ట్రంప్ ట్వీట్ చేశారు. ఆ మరుసటి రోజు 'తాను ఏమైనా సహాయం చేయగలుగుతానని భావిస్తే అక్కడ ఉంటాను' అని ఆయన అన్నారు. మే 8/9 రాత్రి ఆయన వైఖరిలో ఏదో మార్పు చోటుచేసుకున్నది. చైనా ఉత్పత్తి చేసిన యుద్ధ విమానాలు, మిస్సైళ్లు, టర్కీలో తయారైన డ్రోన్స్‌ను పాకిస్థాన్ ఉపయోగిస్తున్న విషయం తెలియడం వల్లే ఆ మార్పు సంభవించి ఉంటుందని నేను భావిస్తున్నాను. పాకిస్థాన్ ప్రయోగించిన మిస్సైళ్లు, డ్రోన్‌లు అన్నిటినీ కూల్చివేసినట్టు మన సీనియర్ సైనికాధికారులు ధ్రువీకరించారు. రెండు రోజుల అనంతరం భారత్‌కు కొంత 'నష్టం' సంభవించినట్టు అధికారికంగా అంగీకరించారు. యుద్ధంలో రెండుపక్షాలకు నష్టం వాటిల్లడం సహజమే కదా. జరిగిన నష్టానికి ఇండియా ఏమీ ఆందోళన చెందలేదు. భారత ప్రజలూ కలవరపడలేదు. మే 10న ట్రంప్ తన వ్యక్తిగత సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్ సోషల్'లో చేసిన ట్వీట్‌తో కలవరం మొదలయింది. ఆ రోజు సాయంత్రం 5. 25 గంటలకు ట్రంప్ తన ట్వీట్‌లో అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా జరిగిన చర్చల గురించి ప్రస్తావిస్తూ భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే, పూర్తి స్థాయిలో కాల్పుల విరమణ పాటించేందుకు అంగీకరించాయని ప్రకటించేందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. ఇరు దేశాలను అభినందించారు. కొద్ది నిమిషాల అనంతరం అమెరికా విదేశాంగ కార్యదర్శి ఒక 'తటస్థ' ప్రదేశంలో చర్చలకు భారత్, పాకిస్థాన్‌లు సమావేశమవనున్నాయని ట్వీట్ చేశారు. అంతకు ముందు రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్ మోదీతో టెలిఫోన్‌లో జరిపిన సంభాషణల్లో ఆందోళనకరమైన గూఢచార సమాచారాన్ని తెలియజేసినట్టు మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఈ ట్వీట్‌లు అన్నీ ఆసక్తికరంగానూ, దిగ్భ్రాంతికరంగాను ఉన్నాయి. మే 10 మధ్యాహ్నం 3. 35 గంటలకు భారత్, పాకిస్థాన్ డీజీఎమ్ఓ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ మి3లిటరీ ఆపరేషన్స్)ల మధ్య చర్చలు జరిగాయని, సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ పాటించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయని అదే రోజు సాయంత్రం 6 గంటలకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి ధ్రువీకరించారు. మే 12న 'అణు యుద్ధ' ప్రమాదాన్ని నివారించామని ట్రంప్ పేర్కొన్నారు. 'ఆ భయంకర యుద్ధానికి పాల్పడవద్దు. మీరు సంయమనంతో వ్యవహరిస్తేనే మీతో మేము వాణిజ్యం చేస్తామ'ని ఆయన అన్నారు. 'మీరు గనుక యుద్ధాన్ని ఆపకపోతే మేము ఎటువంటి వాణిజ్యమూ చేయం' అని ఆయన పేర్కొన్నారు. (సౌదీ అరేబియా, ఖతర్ పర్యటనలలో కూడా అధ్యక్షుడు ట్రంప్ తన ప్రకటనలను పునరుద్ఘాటించారు). మే 13న 'కొత్త సాధారణ పరిస్థితి' గురించి మోదీ ప్రస్తావించారు. 'అణు బ్లాక్ మెయిల్'కు తాము భయపడమని, తలొగ్గమని స్పష్టం చేశారు. కొన్ని సహేతుకమైన ప్రశ్నలు: మూడు అంశాల సూత్రంలో 'కొత్త' విషయమేమీ లేదు.

